
తెలుగు దిన పత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
ఖమ్మం
ఆదివారం 19-5-2024
పేజీలు :8



## ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు పక్కా ఏర్పాట్లు

జిల్లాలో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఆదేశించారు. పరీక్షల నిర్వహణపై శుక్రవారం ఐడీవోసీలోని తన ఛాంబర్‌లో సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 24 నుంచి జూన్ 3వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయని, విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 29 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రథమ సంవత్సరం, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, తాగునీరు అందుబాటులో ఉంచాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు.

# నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

- ఖమ్మం రూరల్ మండలం నుంచి ప్రజల చెంతకే మీ శీనన్నకు శ్రీకారం
- తొలి రోజు మొత్తం 19గ్రామాల్లో పర్యటన

ఖమ్మం రూరల్ మే 18 ప్రజాజ్యోతి. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లాలో ఆదివారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నేరుగా ప్రజల చెంతకే వెళ్లి వారి సమస్యలు తెలుసుకునేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఖమ్మం రూరల్ మండలంలోని మారెమ్మ తల్లి దేవస్థానంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రజల వద్దకు వెళతారని తెలిపారు. పల్లెల్లోని నివాసాల వద్ద, ప్రధాన సెంటర్ లో గ్రామస్తులతో సమావేశమై.. సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపడతారని దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని 19 గ్రామాల్లో తొలిరోజు పర్యటన సాగుతుందని తెలిపారు.





## ఓటరుస్లిప్‌ల పంపిణీ పూర్తి చేయాలి

**మామిళ్లగూడెం, మే 17 :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు సంబంధించిన ఓటరు స్లిప్పుల పంపిణీ వందశాతం పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వీపీ గౌతమ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఆర్డీవోలు, తహసీల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరుకు తమ ఓటు ఏ పోలింగ్ కేంద్రంలో ఉందో తెలియాల్సిన అవసరం ఉందని, ప్రతి ఓటరుకు స్లిప్ అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓటర్‌స్లిప్‌ల పంపిణీ సంబంధిత బీఎల్‌వో ద్వారా చేపట్టాలని, ప్రతిరోజు సాయంత్రం 6గంటలకు పంపిణీ పురోగతిపై నివేదిక సమర్పించాలని అన్నారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేయాలని, ఏవేని చిన్న చిన్న మరమ్మతులు ఉంటే, వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. ఎన్నికల సిబ్బందికి ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో మొదటి విడత శిక్షణ ఈ నెల 20న, రెండోవిడత శిక్షణ ఈ నెల 26న ఉంటుందని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కోసం ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల గ్రౌండ్‌లో ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ నెల 26న డిస్ట్రిబ్యూషన్ కేం ద్రం నుంచి పోలింగ్ సామగ్రి తీసుకొని, సంబంధిత పోలింగ్ కేంద్రానికి వెళ్లి, అకడే బస చేయాలన్నారు. రిసెప్షన్ కేంద్రం నల్గొండలోని నాగార్జున కళాశాలలో ఉంటుందని, ఈ నెల 27న పోలింగ్ నేరుగా రిసెప్షన్ కేంద్రానికి పోలీస్ ఎస్కార్ట్‌తో వెళ్లాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు 15 రూట్లు, ప్రతి రూటుకు రూట్ ఆఫీసర్‌ని నియమించామన్నారు. తహసీల్దార్లు సెక్టార్ అధికారులుగా, నయాబ్ తహసీల్దార్లు ఫ్లయింగ్ స్క్వాడ్‌గా, ఆర్ఐలు ప్రత్యేక వీడియో టీమ్‌లుగా నియమించినట్లు తెలిపారు. శుక్రవారం నుంచే విధుల నిర్వహణ చేపట్టాలని అన్నారు.



## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో గుజ్జల ప్రేమానంద రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

### మధిర నియోజకవర్గ ఇన్చార్జి దేవకి వాసుదేవరావు



**మధిర మే 18 ప్రజా జ్యోతి.:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమానంద రెడ్డి ని పట్టభద్రులందరూ కలిసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈరోజు స్థానిక బిజెపి కార్యాలయంలో మధిర నియోజకవర్గ బిజెపి కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశానికి నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ దేవకి వాసుదేవరావు హాజరైనారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్దుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమానంద రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నారు..



# గోపాలపేటలో తల్లి, ఇద్దరు కూతుర్లను చంపిన కసాయి తండ్రి..

**గ్రామంలో విషాద ఛాయలు**





**తల్లాడ, మే 18 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండలం గోపాలపేట గ్రామంలో కసాయి తండ్రి తల్లి పిచ్చమ్మ తోపాటు ఇద్దరు కూతుర్లు నీరజ(9), ఝన్సీ (6)హత్య చేసిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. గోపాలపేట గ్రామానికి చెందిన పిట్టల వెంకటేశ్వర్లు అనే వ్యక్తి గత 12 సంవత్సరాల క్రితం కల్లూరు మండలం లోకారం గ్రామానికి చెందిన దుర్గాను పెళ్లి చేసుకున్నాడు. త్రివేణి అనే మహిళతో పిట్టల వెంకటేశ్వర్లు సహజీవనం కొనసాగిస్తున్నాడు. సంవత్సరం నర్రక్రితం పిట్టల వెంకటేశ్వర్లు చేసుకున్న భార్యను హత్య చేశాడు. కానీ అప్పుడు కుల పెద్దలు కుటుంబ సభ్యులు కలిసి ఎలాంటి కేసు లేకుండా సామరస్యంగా పరిష్కారం చేశారు. కానీ కథ కొన్ని రోజులు కొన్ని రోజుల నుండి పిట్టల వెంకటేశ్వర్లు తల్లి కాడికి వచ్చి తనపై తన వద్ద ఉన్న ఎక్కడ ఉన్నారో భూమిని తనకు రాసీయాలని పదేపదే ఒత్తిడి చేస్తున్నాడు. ఈ క్రమంలో తల్లి ఆస్తి ఎట్టి పరిస్థితుల్లో నీకు రాసి ఇవ్వను, పిల్లలు ఇద్దరు ఉన్నారు వాళ్ళకి కావాలి వాళ్లకి జీవితం ఇవ్వాలి అని తెగేసి చెప్పడంతో శుక్రవారం రాత్రి ఇంటికి వస్తున్నాను అని తల్లికి పిట్టల వెంకటేశ్వర్లు కబురు పంపాడు. ఏం జరిగిందో ఏమో తెలియదు తెల్లవారుపాటికి తల్లితో పాటు తన ఇద్దరు కూతుర్లను పిట్టల వెంకటేశ్వర్లు హత్య చేసి వెళ్లిపోయాడు. ఈ హత్య లో పిట్టల వెంకటేశ్వర్లు సహజీవనం కనిపిస్తున్న త్రివేణి కూడా సంబంధం ఉందని గ్రామస్తుల ఆరోపిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న వైరా ఏసిపి రెహమాన్, సాగర్ పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని పర్యవేక్షించి మృతదేహాలను ఖమ్మం పోస్టుమార్గం నిమిత్తం తరలించారు. దీంతో ఈ వార్త ఒక్కసారిగా బయటకు రావడంతో జిల్లా మొత్తం ఉలిక్కిపడింది.

# యమలోకానికి దారిగా మారిన రహదారి

**▭ నూతనకల్ నుండి మల్సూర్ తండా వరకు రహదారి యామ డేంజర్ ▭ ప్రాణగండంగా మారిన ఈ నాలుగు కిలోమీటర్లు**







**తల్లాడ, మే 18(ప్రజా జ్యోతి న్యూస్):** ఖమ్మం జిల్లా, తల్లాడ మండలం లో నూతనకల్ నుంచి మాల్సు ర్ తండా వరకు నిత్యం భారీ వాహనాలు తిరుగుతున్న క్రమంలో ఎండ తీవ్రతలు ఎక్కువ వుండటం వల్ల తార్ రోడ్ కరిగి భారీ వాహనాలు వెళ్తున్న క్రమంలో రోడ్డుకి ఇరు పక్కల మధ్యలో గుంటలు మరియు చిన్న పాటి డివైడర్ లుగా తయారు అయినది. ఈ మధ్యకాలంలో కల్లూరు శాంతి నగర్ కు చెందిన తెల్లూరి కృష్ణ (65) బార్య సత్యావతి, ఒక కుమారుడు ఉన్నారు. ఆటో నడుపుతూ ఎత్తుపళ్ళంగా ఉన్న డివైడర్ లాంటివాటిని ఎక్కించి అదుపుతప్పి లారీని తగిలి ఆటో కింద పడటంతో అటువైపుగా వస్తున్న లారీ ఆటో డ్రైవర్ పై ఎక్కిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఇప్పుడు ఉన్న పరిస్థితిలో రెండు భారీ వాహనాలు క్రాసింగ్ అయ్యే క్రమంలో ద్విచక్ర వాహనములు, ఆటోలు పక్కకు వెళ్లే క్రమంలో అదుపుతప్పి కింద పడుతున్నారు. శనివారం మధ్యాహ్నం సమయంలో ద్విచక్ర వాహనం వెళ్తూ అదుపుతప్పి కింద పడటంతో పాప (12) కాలికి తీవ్రమైన గాయం కావడంతో అటఉటిన హాస్పిటల్ కి తరలించారు. ఇటువంటి అతి ప్రమాదకరంగా మారిన ఈ రోడ్డును అధికారులు పర్యవేక్షించి త్వరగా ఈ సమస్యను పరిష్కరించగలరు అని స్థానిక ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

# రాజీమార్గమే రాజ మార్గం.

**కారేపల్లి ఎస్సై ఎన్. రాజారాం.**



**కారేపల్లి,మే18, ప్రజా జ్యోతి:** రాజీమార్గమే రాజమార్గమని కారేపల్లి ఎస్ఐ ఎన్. రాజారాం అన్నారు. రాజీ ద్వారా కేసులను మాఫీ చేయించుకునే అవకాశం "నేషనల్ లోక్ అదాలత్" కల్పించిందని మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన మండల కచ్చిదారులను కోరారు. శనివారం పోలీస్ స్టేషన్లో ఆయన మాట్లాడుతూ జూన్ 8వ తారీఖున ఖమ్మం కోర్టులో లోక్ అదాలత్ ద్వారా యాక్సిడెంట్ కేసులు,చీటింగ్ కేసులు,చిట్ ఫన్డ్ కేసులు,భూతగాదాలు,వివాహ బంధానికి సంబంధించిన,చిన్నచిన్న దొంగతనం,అక్రమ రవాణా, ఇతరములు పేకాట, లాక్‌డౌన్ కేసులు,ట్రాఫిక్ రిలేటెడ్,కుటుంబ,గుట్కా ఈ లోక్ అదాలత్ లో రాజీ చేసుకుని,కేసులను పూర్తిగా కొట్టి వేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాజీ కోరుకునే ఇరు వర్గాలు నేటి నుండి జూన్ 8 వరకు సంబంధిత పోలీసు స్టేషన్‌కి హాజరైనట్లయితే వారిని కోర్టులో ప్రవేశపెట్టి.ఆ కేసును పూర్తిగా క్లోజ్ చేయించబడుతుందని ఆయన తెలిపారు.

# నాణ్యమైన విత్తనాలు, పురుగు మందులనే అమ్మాలి.

**▭ సిఐ తిరుపతిరెడ్డి.**



**కారేపల్లి, మే18, ప్రజా జ్యోతి:** రైతులకు నాణ్యమైన విత్తనాలు, పురుగు మందులను అందించి మంచి పేరు తెచ్చుకోవాలని సింగరేణి సిఐ బి. తిరుపతిరెడ్డి అన్నారు. శనివారం సింగరేణి మండల కేంద్రమైన కరేపల్లి పెట్రోల్ బంకు సమీపంలో ఆర్కే అగ్రి ప్రొడక్ట్స్ విత్తనాలు, పురుగుమందుల దుకాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రధానంగా వ్యవసాయమే ఆధారంగా ఈ ప్రాంత ప్రజల జీవనం సాగిస్తారని నాణ్యమైన విత్తనాలు పురుగుమందులను అందించి వారి శ్రమకు సరైన ప్రతిఫలం ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో కారేపల్లి షాప్ యజమానులు కృష్ణ, రాజు,నాయకులు దేవులా నాయక్,లాలు నాయక్, భగవాన్ లాల్, కృష్ణ, శోభన్ బాబు, బాలు నాయక్, బాబులాల్,శివ నాయక్, రైతులు నాగేశ్వరావు మంగీలాల్, రవి, రాంసింగ్,పర్శా, బిచ్చ, మంగ్యా, పతియ్య, బాన్సిలాల్ తదితరులు పాల్గొన్నారు..

# ప్రజల గొంతుకని దీవించండి.

**ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు.**



**కారేపల్లి, మే18, ప్రజా జ్యోతి :** ప్రజల తరఫున నిరంతరం పోరాడే వారిని గెలిపించాలని సింగరేణి మండల కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు కోరారు. శనివారం సింగరేణి మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రజాస్వామ్యం తరఫున పోరాడిన వ్యక్తి నేడు కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో నిలిచారన్నారు. ఈనెల 27వ తేదీన జరగబోయే ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు తీన్మార్ మల్లన్నకు వేసి ప్రజల పక్షాన మాట్లాడే గొంతుకను శాసనమండలిలో నిలపాలన్నారు. ప్రజల కోసం ఆలోచించే ప్రభుత్వం కాంగ్రెస్ మాత్రమేనని శాసన మండల సైతం కాంగ్రెస్ గొంతుక ఉంటేనే ప్రజలకు న్యాయం చేకూరుతుందని వారు అన్నారు. పట్టభద్రులందరూ ఆలోచించాలని మోసపూరిత మాటలతో మోసపోవద్దు, ప్రశ్నించే గొంతుకగు తీన్మార్ మల్లనని గెలిపించి శాసనమండలికి పంపాలని వారు పేర్కొన్నారు.

# ఘనత కనపరిచిన టాలెంట్ స్కూల్ విద్యార్థిని.



**సత్తుపల్లి,ఆర్.సి, మే18:(ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని టాలెంట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో నర్సరీ నుండి పదవ తరగతి వరకు అభ్యసించి,10 సాధించి, ఖమ్మంలో ఇంటర్మీడియట్ విద్యని చదివి ఈరోజు వెలువడిన టి.ఎస్ EAPCET% 2024 ఫలితాలలో తెలంగాణ స్టేట్ 601వ ర్యాంకు సాధించిన టాలెంట్ స్కూల్ చిన్నారి గుర్రాల చంద్రిక లక్ష్మి భాస్కర్ రావు ని టాలెంట్ స్కూల్ కరెస్పాండెంట్ పులి శ్రీనివాసరావు అభినందించారు. రాష్ట్రస్థాయిలో పులి శ్రావ్య, షేక్ రోషన్, ధారావత్ భరత కుమార్ లు మంచి ర్యాంకులు సాధించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు...

# నేడే అమరజీవి కామ్రేడ్ సత్తెనపల్లి రామకృష్ణ భవన్ ప్రారంభం

### మే 19న జరిగే రెడ్ షార్ట్ ఎర్రసేన కవాతును,ప్రారంభ బహిరంగ సభను జయప్రదం చేయండి.

### సిపిఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు



**బోనకల్, మే 18, ప్రజా జ్యోతి:** డి.వై.యఫ్.ఐ ఖమ్మం జిల్లా యువ కిషోరం అమరజీవి కామ్రేడ్ సత్తెనపల్లి రామకృష్ణ భవన్ ప్రారంభం సందర్భంగా మే 19న జరిగే రెడ్ షార్ట్ ఎర్రసేన కవాతును,ప్రారంభ బహిరంగ సభకు యువత,ప్రజలంతా తరలివచ్చి జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి దొండపాడు నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఖమ్మం ఖానాపురం హవేలీలోనే 11వ డివిజన్ కవిరాజ్ నగర్, వరదయ్య నగర్ ప్రాంతాలలో బహిరంగ సభను, కవాతునీ జయప్రదం చేయాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ పోరాట యోధుడు,డి.వై. యఫ్.ఐ జిల్లా యువ కిషిరం అమరజీవి సత్తెనపల్లి రామకృష్ణ పేరుతో స్థానిక ఇందిరానగర్ సెంటర్లో నిర్మించిన సీపీఐ (ఎం) ఖానాపురం హవేలీ కమిటీ నూతన కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆదివారం సాయంత్రం 6 గంటలకు ఈ భవనాన్ని కేరళ రాష్ట్ర శాసనసభ్యులు ,ఆ రాష్ట్ర మాజీ ఆరోగ్యశాఖ మంత్రి, సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యురాలు కేకే శైలజ టీచర్ ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు హాజరవుతారని వివరించారు. ఆఫీస్ పక్కనే ఉన్న వినియోగదారుల ఫోరం స్థలంలో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. భవనానికి డి.వై.యఫ్.ఐ జిల్లా యువకిషోరం అమరజీవి సత్తెనపల్లి రామకృష్ణ భవన్ గా పెరుపెట్టడం చాలా హర్షించాల్సిన విషయం అన్ని అన్నారు. ఖమ్మం జిల్లాలో డి.వై.యఫ్.ఐ ఉద్యమ ప్రస్థానంలో రామకృష్ణ అన్నది చెరగని ముద్ర అన్ని అన్నారు. డి.వై.యఫ్.ఐ ఖమ్మం జిల్లా యువ కిషోరం అమరజీవి కామ్రేడ్ సత్తెనపల్లి.రామకృష్ణ భవన్ ప్రారంభం సందర్భంగా మే 19న జరిగే రెడ్ షార్ట్ ఎర్రసేన కవాతును,ప్రారంభ బహిరంగ సభకు మండలంలో యువత,ప్రజలంతా తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.



## స్పందించి, ఔదార్యం చాటుకున్న మాజీ ఎమ్మెల్యే కందాల

### స్పందించిన హృదయానికి కృతజ్ఞతలు రంగాపురం బాలకృష్ణ గౌడ్

**తిరుమలాయపాలెం, మే 18, ప్రజా జ్యోతి :** తిరుమలయపాలెం మండలం రాజారం గ్రామంలో ఇటీవల గడ్డి మందు తిని దాదాపు 200 పైన గొర్రెలు చనిపోయిన విషయం మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కి విషయం తెలియగానే వెంటనే స్పందించి బాధితులతో వీడియోకాల్ మాట్లాడి వారికి తక్షణ సహాయంగా ఒక్కో గొర్రెకు వెయ్యి రూపాయల చొప్పున 1000/- సుమారుగా 2 లక్షల రూపాయలు ప్రకటించి ఔదార్యం చాటుకున్న కందాల.... ప్రభుత్వం నుండి ఒత్తిడిచేసి సహాయం అందేవిధంగా చూస్తానని భవిష్యత్తులో అండగా వుంటానని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబాలు కందాల ఉపేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొప్పుల ఉపేందర్ రెడ్డి, రంగాపురం బాలకృష్ణ గౌడ్, పేర్ల కొమరయ్య, పేర్ల సంపత్, పేర్ల గణేష్, నరేష్, బిక్షం, సైదులు, నాగయ్య, వేల్పుల మల్లయ్య, గుండాల సైదులు జంపాల రమేష్, మందుల ఎల్లయ్య, శ్రీరంగం దినేష్ సామా వినయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తూము ద్వార వృధగాపోతున్న చెరువునీరు.



**కారేపల్లి, మే18, ప్రజాజ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని గాంధీనగరం గ్రామంలో గల భూపతిరాయుని చెరువుకు సంబందించిన తూములకు సరైన మరమ్మతులులేక రెండు రోజుల క్రితం కురిసిన వర్షానికి చెరువులోకి వచ్చిన వరదనీరు వృదగా బయటకు వెళ్ళిపోతున్నాయని శనివారం ఆ చెరువు ఆయకట్టు రైతులువాపోతున్నారు. గత ఎదాది ఇలాగే మరమ్మతులు సరిగా లేక నీరువృదగా పోయాయని రైతులు పలుమార్లు సంబందిత అధికారులకు పిర్యాదు చేసినపట్టించుకోలేదని, రైతులు కలిసి కట్టుగా రంగంలోకి దిగి మరమ్మతులు తాత్కాలికంగా చేసుకున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో చెరువులోకి నీరు చేరుతున్నాయని, అధికారులు అప్రమత్తంగా వ్యహరించి తూములకు మరమ్మతులు చేపట్టాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### విదేశాలలో చదివే గిరిజన విద్యార్థులకు ఉపకార వేతనానికి ఈనెల 31 లోగా దరఖాస్తు చేసుకోవాలి జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారిణి ఎన్ విజయలక్ష్మి

**ఖమ్మం మే 18 ప్రజాజ్యోతి.:** 2024-25 సంవత్సరానికి ఖమ్మం జిల్లాలోని విదేశాల్లో చదివే గిరిజన విద్యార్థిని విద్యార్థులకు ఉపకార వేతనానికి మే 31లోగా దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి ఎన్. విజయలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విదేశాల్లో మాస్టర్స్ స్థాయి పి. హెచ్.డి. పోస్ట్, డాక్టోరల్ రీసెర్చ్ ప్రోగ్రాం నందు చదవాలనుకునే గిరిజన విద్యార్థిని, విద్యార్థులు ఈ పథకానికి అర్హులని అన్నారు. ఎంపికైన గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా ఉపకార వేతనాలు అందించనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన అర్హులైన గిరిజన విద్యార్థిని విద్యార్థులు ఈనెల 31లోగా https://overseas.tribal.gov.inవెబ్ సైట్లో దరఖాస్తు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి ఆ ప్రకటనలో కోరారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

### మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యామాల రవికుమార్



**బోనకల్,మే18,ప్రజాజ్యోతి:** ప్రశ్నించే గొంతుక నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే వ్యక్తి, ప్రభుత్వంలో జరిగిన అరాచకాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు నుంచి నిజమైన జర్నలిస్టుగా ప్రజలకు వివరించి వారికి దగ్గరగా ఉన్న తీన్మార్ మల్లన్న ప్రభుత్వం గుర్తించి ఖమ్మం నల్లగొండ వరంగల్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమించడం చాలా సంతోషకరమైన విషయం అని మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యామాల రవికుమార్ అన్నారు. దీనిలో భాగంగానే ఈనెల 27న జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మధిర నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతీ గ్రామంలో ఉన్న పట్టభద్రులు తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని యువతకు పిలుపునిచ్చారు.

## గుండెపోటుతో సిపిఎం సీనియర్ నేత వెంకటాచారి మృతి

### నివాళులర్పించిన సిపిఎం శ్రేణులు



**తిరుమలాయపాలెం, మే 18, ప్రజా జ్యోతి :** మండల పరిధిలోని హైదర్ సాయి పేట గ్రామానికి చెందిన సిపిఎం శాఖ సభ్యుడు సీనియర్ నాయకుడు చింతోజు వెంకటాచారి గుండెపోటుతో శనివారం తెల్లవారుజామున మృతి చెందాడు మృతి వార్త తెలుసుకున్న సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను సిపిఎం శ్రేణులు వెంకట చారి భౌతికయాన్ని సందర్శించి భౌతికయంపై అరుణ పతాకం కప్పి నివాళులు అర్పించారు అనంతరం అంతిమయాత్రలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొమ్ము శ్రీను మాట్లాడుతూ కామ్రేడ్ వెంకటాచారి తాను నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస విడిచే వరకు పార్టీ పట్ల అంకితభావంతో పనిచేశాడని ఆయన మృతి పార్టీకి తీరనిలోటని ఆయన అన్నారు కార్యక్రమం లో సిపిఎం మండల నాయకులు అంగిరేకుల నరసయ్య, తుళ్లూరు నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ మట్ట కరుణశ్రీ, కాంగ్రెస్ జిల్లా నాయకులు మందడి ఇబ్రాయిల్, దాసరి మహేందర్, పుసులూరి వీరభద్రం, భూక్య వెంకన్న, బోడ బాలు, బోడ ధర్మా, టిఆర్ఎస్ మండల నాయకులు మట్ట కృష్ణారావు, తమిర వెంకటరెడ్డి, కాంగ్రెస్ నాయకులు దాసరి భద్రయ్య, కుర్నవేల్లి మోహన్ రావు, షేక్ ఖాదర్, షేక్ కళామీ పాల్గొన్నారు.

## ప్లాంటేషన్ ధ్వంసంచేసిన వ్యక్తులపై కేసు నమోదు



**కారేపల్లి, మే18 :** అటవీ భూముల్లోకి ప్రవేశించి ప్లాంటేషన్ ధ్వంసం చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు కారేపల్లి ఫారెస్ట్ రేంజర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కారేపల్లి ఫారెస్ట్ రేంజ్ తాళ్ల గూడెం సెక్షన్ ఊట్కూరు నార్త్ బీట్ లోని ఆరవ కంపార్ట్మెంట్లో వేసిన ప్లాంటేషన్ సింగరేణి మండల పరిధిలోని ఎర్రబోడు గ్రామానికి చెందిన 20 మంది గుంపుగా వెళ్లి ధ్వంసం చేశారని, ఇది అటవీ చట్టం ప్రకారం నేరం కావడంతో కేసు నమోదు చేశామన్నారు. వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కారేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు పేర్కొన్నారు.

# గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి రాష్ట్ర పబ్లిక్ కమిషన్ చైర్మన్ ఎం మహేందర్ రెడ్డి

**ఖమ్మం ప్రతినిధి మే 18 ప్రజా జ్యోతి :** గ్రూప్ -1 ప్రిలిమనరీ పరీక్ష నిర్వహణకు కావలసిన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు, పోలీసు సూపరింటెండెంట్లకు సూచించారు. శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, పోలీసు సూపరింటెండెంట్లతో వచ్చే జూన్ 9 వ తేదీన నిర్వహించబడే టిజిపిఎస్సి గ్రూప్ -1 ప్రిలిమనరీ పరీక్షకు చేపడుతున్న ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా పరీక్ష నిర్వహణకు అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి జిల్లాకు పరీక్షల నిర్వహణకు ఒక రీజనల్ కోఆర్డినేటర్ ను నియమించడం జరిగిందని, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు, రీజనల్ కోఆర్డినేటరు లు జాయింట్ కస్టోడియన్ గా ఉంటారని, వీరికి పోలీసు నోడల్ అధికారి సహకరిస్తారని ఆయన అన్నారు. ప్రతి సెంటకు ఒక డిపార్టుమెంటల్ అధికారిని నియమించాలని, తహశీల్దార్ స్థాయి అధికారిని ఫ్లయింగ్ స్క్వాడ్ గా, ప్రతి వంద మంది అభ్యర్థులకు ఒక ఐడెంటిఫికేషన్ అధికారిని నియమించాలని, ఇన్విజిలేటర్ల నియామకం పూర్తి చేయాలని ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రాలకు ఎవరు కూడా ఎలక్ట్రానిక్ వస్తువులు, గాడ్జెట్స్, సెల్ ఫోన్స్ వెంట తీసుకు రాకుండా తనిఖీలు నిర్వహించాలని, పరీక్షా కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేయాలని, పరీక్ష రోజున విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని, ఎమర్జెన్సీ మందుల ఏర్పాట్లతో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాలలో సిసి కెమెరాల ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాలలో నిబంధనల మేరకు బందోబస్తు ఏర్పాట్లు ఉండాలని, పరీక్ష రోజు 144 సెక్షన్ పకడ్బందీగా అమలు చేయాలని, అన్ని జిరాక్సు షాపులు బంద్ చేసి ఉండేలా చర్యలు తీసుకోవాలని, పరీక్ష రోజు చుట్టు ప్రక్కల ప్రాంతాల నుండి వచ్చే అభ్యర్థుల కోసం అదనంగా, ప్రత్యేక ఆర్.టి.సి. బస్సులు నడపాలని, పరీక్షకు రెండు రోజుల ముందే కేంద్రాలు పరిశుభ్రంగా వుండేలా పారిశుధ్య చర్యలు పూర్తి చేయాలని అన్నారు. త్రాగునీటి సౌకర్యం, కనీస మౌళిక సదుపాయాల కల్పన చేయాలని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ సెక్యూరిటీ ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని, పరీక్ష మెటీరియల్ స్ట్రాంగ్ రూమ్ నుండి పరీక్షా కేంద్రాలకు, పరీక్ష అనంతరం స్ట్రాంగ్ రూముకు రవాణా ఏర్పాట్లు పక్కాగా నిర్వహించాలని, వాహనాల కండీషన్ పూర్తి సామర్థ్యంతో ఉండేలా చూడాలని, ట్రాఫిక్ పైలట్ ఏర్పాటుతో రవాణా సాఫీగా అయ్యేలా పోలీసు శాఖ పర్యవేక్షించాలని ఆయన తెలిపారు. దివ్యాంగ అభ్యర్థుల కోసం గ్రౌండ్ ఫ్లోర్ లోనే పరీక్షా కేంద్రం ఉండేలా ఏర్పాట్లు చేయాలని, దివ్యాంగులకు నిబంధనల ప్రకారం అర్హులైన స్క్రైబ్ లను ఏర్పాటు చేయాలని



తెలిపారు. విద్యార్థులకు బయోమెట్రిక్ నిర్వహణ ఉంటుందని, సిబ్బందికి బయోమెట్రిక్ తీసుకునే విధానంపై శిక్షణ ఇవ్వాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో రెండు రోజుల ముందే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఆయన తెలిపారు. రీజనల్ కోఆర్డినేటర్లకు, సెంటర్ అబ్జర్వర్లకు, డిపార్టుమెంట్ ఆఫీసర్లకు, పోలీస్ నోడల్ అధికారులకు ఈనెల 22 వ తేదీన హైదరాబాదు, కూకట్ పల్లి జేఎన్టీయూ కాంప్లెక్స్ లోని యు.జి.సి. ఆడిటోరియంలో బయోమెట్రిక్ విధానంపై శిక్షణ అందిస్తామని ఆయన తెలిపారు. జూన్ 9 వ తేదీన ఉదయం 10-30 గంటల నుండి మధ్యాహ్నం 1-00 గంటల వరకు పరీక్ష నిర్వహించబడుతుందని, పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులను బయోమెట్రిక్ హాజరు దృష్ట్యా ఉదయం 9-00 గంటల నుండే కేంద్రాలలోనికి అనుమతించడం జరుగుతుందని, 10=00 గంటలకు గేట్లు మూసివేయాలని, ఒక నిమిషం ఆలస్యమైనా అనుమతించడం కుదరదని ఆయన అన్నారు. అభ్యర్థులు తమ వెంట హాల్ టిక్కెట్ తో పాటు ఫోటో ఐడెంటిటీ కార్డు తీసుకురావాలని చైర్మన్ అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, జిల్లాలో 18600 మంది అభ్యర్థుల కోసం 52 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేశామని, సి.సి. కెమెరాల ఏర్పాటుతో పాటు, పరీక్ష సజావుగా నిర్వహించేందుకు లైజన్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్ లను ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులకు అవసరమైన మౌళిక వసతులు కల్పించినట్లు, బయోమెట్రిక్ యంత్రాలు 1 రోజు ముందు జిల్లాకు వస్తే పరీక్షించి ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్షలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. మాలతీ, జిల్లా రవాణా శాఖ అధికారిణి అఫ్రిన్ సిద్దిఖి, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, విజయ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. జాన్ బాబు, ఎస్బిఐటి ప్రిన్సిపాల్ డి. రాజకుమార్, ట్రాన్స్కో డి.ఇ. బాబురావు, ఆర్టిసి డిపో మేనేజర్ శ్రీనివాస్, కలెక్టరేట్ ఎ. ఓ. అరుణ, సహాయ కోశాధికారి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో విశ్వ విద్యాలయాన్ని స్థాపించాలి

- **ప్రైవేటు విద్యా సంస్థల్లో ఫీజులను నియంత్రించాలి**
- **ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మణికంఠ, లక్ష్మణ్**

**ఖమ్మం మే 18 ప్రజా జ్యోతి :** విద్యా గుమ్మంగా భాసిల్లుతున్న ఖమ్మంజిల్లాలో విశ్వ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మణికంఠ రెడ్డి, పుట్టా లక్ష్మణ్ లు డిమాండ్ చేశారు. విద్యా రంగంలో ఆది నుంచి పేరెన్నిక గన్న ఖమ్మం పట్ల పాలక వర్గాలు వివక్ష ప్రదర్శిస్తున్నాయని వారు ఆరోపించారు. శనివారం ఖమ్మం సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మణికంఠ రెడ్డి మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో విద్యావ్యవస్థ గాడి తప్పిందని విద్యార్థుల జీవితాలతో గత ప్రభుత్వం చెలగాటమాడిందన్నారు. బిజెపి -విద్యను కాషాయికరణ చేసేందుకు ప్రయత్నిస్తుందని అందుకే నూతన జాతీయ విద్యా విధానాన్ని తెచ్చిందని దీనిని ఏఐఎస్ఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని మణికంఠ రెడ్డి తెలిపారు.రేవంత్రెడ్డి ప్రభుత్వం -టెట్ పరీక్షా కేంద్రాల ఏర్పాటులో అభ్యర్థులను ఇబ్బందులు పెడుతుందని ఆరోపించారు. దూర దూరంగా -పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం ఇబ్బందికరంగా మారిందన్నారు. పట్టభద్రుల శాసన మండలి -ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు ఓటు అడిగే హక్కు లేదన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు -ఏఐఎస్ఎఫ్ పూర్తి మద్దతు ప్రకటిస్తుందన్నారు. రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రైవేటు విద్యా సంస్థల్లో ఫీజుల వసూళ్లపై నియంత్రణ లేకపోవడంతో ఇష్టానుసారంగా వసూళ్లకు పాల్పడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఫీజుల నియంత్రణను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మధ్యతరగతి ప్రజలను కొన్ని విద్యా సంస్థలు దోపిడీ చేస్తున్నాయని లక్ష్మణ్ తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో నియమాకాలు త్వరితగతిన పూర్తి చేయాలని, మౌలిక వసతులను కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థి, యువకులతో పాలకులు చెలగాటమాడుతున్నారని ఇచ్చిన ఏ వాగ్దానాన్ని నిలబెట్టుకోవడం లేదన్నారు. యువత, విద్యార్థులను విస్మరించడమే బిఆర్ఎస్ ఓటమికి కారణమని లక్ష్మణ్ తెలిపారు. ఎంఎల్సి -ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నకు మద్దతునిచ్చి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, సతుకు ప్రవీణ్, రాష్ట్ర సమితి సభ్యులు మడుపల్లి లక్ష్మణ్, -వెంకటేష్, జిల్లా నాయకులు మధు, శివ, చందులాల్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాలలో భాగంగా శ్రీ సూక్త విధానేన పంచామృత అభిషేకం నిర్వహించిన ఆలయ కమిటీ

**ఆదిపరాశక్తి శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు తిలక్**

**ఖమ్మం కల్చరల్ మే 18 ప్రజాజ్యోతి:** కలియుగంలో అధర్మాన్ని నిర్మూలించుటకు ధర్మాన్ని ప్రతిష్టించుటకు దైవవతారాలకు ధ్యేయమైందని ఖమ్మం అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు, ఖమ్మం నగర పాలక సంస్థ మాజీ కార్పొరేటర్ ట్రంక్ రోడ్డు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ చైర్మన్ యర్రం బాలగంగాధర్ తిలక్ అన్నారు. అధర్మ దుష్టత్వాలను రూపుమాపుటకై ఆత్మ త్యాగం చేయుట అహింసాత్మక విధానంలోనే చరమ స్థితి అని తిలక్ అన్నారు ఖమ్మం నగరం ట్రంక్ రోడ్డులోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో అమ్మవారి జయంతి దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ సూక్త విధానేనా పంచామృత అభిషేకం, అమ్మవారి అష్టోత్తర శతనామ పూజ జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తిలక్ భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. దుష్ట నిరంకుశ విధానం అంతరించి శిష్టత్వం వెల్లువిరియడం కోసం అమ్మవారు అగ్ని ప్రవేశం చేసి ఆత్మార్పణ గావించారని తెలిపారు. అహింసయుత త్యాగ మార్గాన్ని, సత్యాగ్రహ మార్గాన్ని జగన్మాత అనుసరించి దుష్టులకు కనువిప్పు కలిగించిందని చెప్పారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వంటి మహానుభావులు శ్రీ వాసవి కన్యకా మాతను ప్రథమ సత్యాగ్రహి అని ప్రశంసించారని తిలక గుర్తు చేశారు. సదా సర్వదా శ్రీ వాసవి మాతను మనసారా పూజించి తరించాలని తిలక్ భక్తకోటి కోరారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు నంద నాగేశ్వరావు, నంద పవన్ కుమార్ బొజ్జోడ్ల సత్యనారాయణ, ఉదయ్, అఖిల్, శివ, నాగేశ్వరావు, నాగరాజు, అరుణ, కళ్యాణి, శ్రీలత, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో గుజ్జుల ప్రేమానంద రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**మధిర నియోజకవర్గ ఇన్చార్జి దేవకి వాసుదేవరావు**

**మధిర మే 18 ప్రజా జ్యోతి.:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమానంద రెడ్డి ని పట్టభద్రులందరూ కలిసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈరోజు స్థానిక బిజెపి కార్యాలయంలో మధిర నియోజకవర్గ బిజెపి కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశానికి నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ దేవకి వాసుదేవరావు హాజరైనారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్దుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమానంద రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నారు..



# ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలి అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్

**ఖమ్మం ప్రతినిధి మే 18 ప్రజా జ్యోతి:** శాసనమండలి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. శనివారం నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో పీవో, ఏపీవో లకు శిక్షణ ఇచ్చే, అసెంబ్లీ సెగ్మెంట్ల మాస్టర్ శిక్షకులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఎన్నికల విధులు అత్యంత జాగ్రత్తలతో జీరో ఎర్రర్ తో పూర్తిచేయాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు బ్యాలెట్ పేపర్ ద్వారా చేపడతారని ఆయన తెలిపారు. అసెంబ్లీ సెగ్మెంట్ల మాస్టర్ శిక్షకులు అవగాహన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని పీవో, ఏపీవోలకు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ పై అవగాహన కల్పించాలన్నారు. జంబో బాక్స్, గోద్రెజ్ లార్జ్ బాక్స్ లు సీలింగ్ విధానం గురించి పోలింగ్ సిబ్బందికి అవగాహన కల్పించాలన్నారు. పీవో, ఏపీవో లు పోలింగ్ సంబంధిత ఫారాలు ఏ విధంగా పూరించాలో వారికి స్పష్టత వచ్చేలా శిక్షణ ఇవ్వాలన్నారు.



కార్యక్రమంలో జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు, అసెంబ్లీ స్థాయి మాస్టర్ శిక్షకులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో పోలింగ్ అధికారుల విధులు, బాధ్యతలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు కె. శ్రీరామ్, మదన్ గోపాల్, అసెంబ్లీ స్థాయి మాస్టర్ శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.



# ఈవీఎంల స్ట్రాంగ్ రూములను తనిఖీ చేసిన- జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్

**ఖమ్మం ప్రతినిధి మే 18 ప్రజా జ్యోతి:** ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ ఇవిఎం స్ట్రాంగ్ రూంలను ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ శనివారం తనిఖీలు చేశారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఇవిఎం ల భద్రతకు అన్ని జాగ్రత్తలు చేపట్టాలని ఆయన అన్నారు. ఖాళీగా ఉన్న వెంటిలేటర్, కిటికీలను ఇటుకలతో మూసివేయాలన్నారు. వర్షపు జల్లులు లోనికి రాకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. స్ట్రాంగ్ రూంల భవనం పై స్లాబ్ ను పరిశీలించారు. వర్షపు నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు అప్రమత్తంగా వుంటూ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. సిసి కెమెరాలను పరిశీలించారు. ఎల్ఇడి స్క్రీన్ పై 7 సెగ్మెంట్ల, పోస్టల్ బ్యాలెట్ల స్ట్రాంగ్ రూంల వ్యూ ను పరిశీలించారు. భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. రిటర్నింగ్ అధికారి తనిఖీ సందర్భంగా ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహమూది, ఆర్ అండ్ బి ఏఇఇ విశ్వనాథ్, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపిఓ రాజారావు, అధికారులు తదితరులు ఉన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలలో అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి సత్యప్రసాద్

**ఖమ్మం ప్రతినిధి మే 18 ప్రజా జ్యోతి. :** అమ్మ ఆదర్శ పాఠశాలల క్రింద పాఠశాలల్లో అభివృద్ధి పనుల్లో వేగం పెంచి, పాఠశాలల పునః ప్రారంభం లోగా పూర్తిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. శనివారం నూతన కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో విద్యా శాఖ, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతిపై అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం క్రింద 753 పాఠశాలలు రూ. 2138.623 లక్షల వ్యయ అంచనాలతో చేపట్టినట్లు తెలిపారు. పనుల పూర్తికి గాను రూ. 518.5 లక్షలు అడ్వాన్స్ గా చెల్లించామన్నారు. ఇట్టి పాఠశాలల్లో 651 పాఠశాలల్లో పనులు గ్రౌండింగ్ చేసి, ఇప్పటికి 226 పాఠశాలల్లో పనులు పూర్తి చేశామన్నారు. 425 పాఠశాలల్లో పనులు పురోగతిలో ఉండగా, 102 పాఠశాలల్లో పనులు ఇంకనూ ప్రారంభించలేదని ఆయన అన్నారు. పురోగతిలో ఉన్న పాఠశాలల్లో పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా, ఇంకనూ పనులు ప్రారంభించని పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించి, పనులు వెంటనే గ్రౌండింగ్ చేయాలన్నారు.



పాఠాశాలలు పునః ప్రారంభం నాటికి పనులు పూర్తయ్యేలా అధికారులు రోజువారి పనుల పురోగతిపై పర్యవేక్షన చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జడ్ సిఇఓ పి వినోద్, పి.ఆర్, ఎస్. ఇ. చంద్రమౌళిశ్వర రావు, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, పి.ఆర్. ఇ.ఇ. లు వెంకట రెడ్డి, కెవికె. శ్రీనివాస్, ఇ. ఇ. టిడబ్ల్యూ ఐడిసి నాగశేషు, మండల విద్యా శాఖ అధికారులు, ఇంజనీరింగ్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేడుకలలో భాగంగా అనాధాశ్రమంలో అన్నదానం, ఫ్రూట్స్ పంపిణీ.



**ఖమ్మం మే 18 ప్రజా జ్యోతి:** ఖమ్మం నగరంలో గ్లోబల్ ఇన్స్టిట్యూషన్స్ మరియు గ్లోబల్ రిషి స్టడీ హాల్ డైరెక్టర్ అయినటువంటి వరికూటి మోహన్ తమ్ముడు రిషి.బర్త్ డే సెలబ్రేషన్స్ ఇన్స్టిట్యూట్లో మరియు స్టడీ హాల్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం మదర్ తెరిసా ట్రస్ట్ మరియు అనాధాశ్రమంలో అన్నదానం ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ ఎల్లయ్య మరియు రిటైర్డ్ హెచ్ఎం చిలకబట్టిన కనకయ్య, యోనా ఆర్ట్స్ యోనా, మోహన్ తదితరులు పాల్గొన్నారు



# పొంచి ఉన్న ప్రమాదం

**విద్యుత్ పునరుద్ధరణకై చర్యలు చేపట్టాలి**

**కల్లూరు మే 18(ప్రజా జ్యోతి):** మండలం లో పెద్దకోరుకొండి గ్రామం నుండి బస్వాపురం వెళ్లే బిటి రోడ్డు నందు ఉన్న ట్రాన్స్ఫార్మర్ ప్రమాదకరంగా మారింది.భూమికి సమాంతరంగా ఉన్నటువంటి ట్రాన్స్ ఫార్మర్ చిన్న పిల్లలకు సైతం అందే విధంగా ఉండటంతో ప్రజలు,ఆ మార్గం ద్వారా వెల్లె వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు.రోడ్డుకి ఆనుకొని ఉన్న ట్రాన్స్ఫార్మర్ చూసి అక్కడకు వచ్చేసరికి బిక్కుబిక్కుమంటూ అరచేతులతో ప్రాణాలు పెట్టుకుని ప్రయాణిస్తున్నారని ప్రజలు తెలిపారు.కొన్ని నెలలుగా ఈ రోడ్డు పోస్తున్న తరుణంలో ప్రజలు ఎంతో భయభ్రాంతులకు గురి అయినారు.అయినా ఏ అధికారి కన్నెత్తి చూడలేదు ఇటు రోడ్డు సంబంధించిన కాంట్రాక్టర్ గాని విద్యుత్ శాఖ అధికారులు గానీ రోడ్లు భవనాల అధికారులు గాని ఎవరు ఈ విషయంపై పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారని గ్రామస్తులు ఆరోపించారు. ఇంత ప్రమాదం పొంచి ఉన్న అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహించారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఇప్పుడు తొలకరి వర్షాలు ప్రారంభం అవుతున్న తరుణంలో రైతులు వ్యవసాయ పనులు చేసుకొనుటకు ముందుకు వస్తున్నారు.ఇలాంటి తరుణంలో వరి నారులు పోసుకోనుటకు విద్యుత్ మోటర్లు ఉపయోగం చాలా ఉన్నందున వాటిని ఉపయోగించుటకు విద్యుత్ సరఫరా లేకపోవటం వల్ల రైతుల ఇబ్బంది గురి అవుతున్న తరుణంలో వెంటనే ట్రాన్స్ ఫార్మర్ ఎత్తు మీద పెట్టి ఎలాంటి ప్రమాదం జరగకుండా సప్లయి ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని రైతులు ప్రాదేయ పడుతున్నారు. ఇప్పటివరకు ట్రాన్స్ ఫార్మర్ విద్యుత్ పునరుద్ధరణ విషయంలో ఉన్న సమస్య అధికార యంత్రాంగం దృష్టి సారించకపోవడం వల్ల రైతులకు ఇబ్బందికరంగా మారే పరిస్థితిలు ఉన్నాయి. ఇప్పటికైనా నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై దృష్టి సారించి ఉన్నతాధికారులు తగు చర్యలు చేపట్టి రైతులు యొక్క వ్యవసాయానికి సంబంధించి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టి విద్యుత్ పునరుద్ధరణ చేపట్టాలని రైతులు గ్రామస్తులు కోరుతున్నారు. ప్రతిపాదనలు పంపి చర్యలు తీసుకుంటాం మండల విద్యుత్ శాఖ అధికారి తిరపయ్య.. ఇట్టి విషయంపై పెద్దకోరుకొండి సబ్ స్టేషన్ ఏఈ ని వివరణ కోరగా ప్రతిపాదనలు సిద్ధం చేసి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారము కోసం చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.



# పిడుగు పడి వ్యక్తి మృతి

**బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యుల ఆవేదన**



**మధిర మే 18 ప్రజాజ్యోతి :** మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామంలో పిడుగుపాటుకు వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది కుటుంబ సభ్యులు గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన సంపసాల కృష్ణ (60) అనే వ్యక్తి రోజువారీగా వ్యవసాయ పనుల నిమిత్తం చేనుకి వెళ్ళగా అక్కడ అనుకోకుండా ఉరుములు పిడుగులతో వర్షం ప్రారంభమైంది ఇంటికి వచ్చే క్రమంలో అకస్మాత్తుగా అతనిపై పిడుగు పడి అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు మృతుడికి భార్య ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారని పిల్లలకు పెళ్లిళ్లు కావడంతో భార్య కొడుకు కోడలు తో గ్రామంలో జీవిస్తున్నాడని ఇంటికి పెద్ద దిక్కు కోల్పోవడంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలముకున్నాయి గ్రామంలో అందరితో కలివిడిగా ఉంటూ అనుకోని ప్రమాదానికి గురికావడంతో కృష్ణ మృతి పట్ల గ్రామస్తులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు

# ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన తాహాసిల్దార్

**బోనకల్, మే 18, ప్రజా జ్యోతి:** శాసనమండలి ఉప ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తాహాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ తెలిపారు. శనివారం బోనకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రం 283 ,284 లను ఆర్ఐ గూగులోత్ లక్ష్మణ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ పున్నం చందర్ మాట్లాడుతూ మండల కేంద్రంలో మొత్తం 1971 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. ఇందులో 1292 మంది పురుషులు కాగా 679మంది మహిళలూ ఉన్నట్లు తెలిపారు. ఇప్పటికే మండల వ్యాప్తంగా పట్టభద్రులకు ఓటర్ స్లిప్పులు పంపిణీ పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. ఓటు హక్కు కలిగిన పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.



# లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో నిరుపేదరాలికి కుట్టు మిషన్ వితరణ




**ఖమ్మం మే 18 ప్రజాజ్యోతి:** లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఈ రోజు మన లయన్ సభ్యుల ఆర్థిక సహకారంతో నిరుపేదరాలైన చిన కోరుకోండి గ్రామము , కల్లూరు మండలము వాస్తవ్యురాలు గొల్లమందాల వాణి కి రు 7000/- లు విలువ చేసే కుట్టు మిషన్ ఖమ్మంలో వితరణ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ప్రెసిడెంటు క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ ఎంతో మంది నిరుపేదలైన మహిళలకు కుట్టు మిషన్లు అందిస్తూ వారి కుటుంబ పోషణకు మరియు వారి కుటుంబ ఆర్థిక చేయూత కు మా లయన్స్ క్లబ్ తరుపున సహాయం చేయుట ఆనందంగా ఉందని అన్నారు. ఇంకా రాబోవు రోజులలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపినారు. ఈ కార్యక్రమములో అధ్యక్షులు తల్లపురెడ్డి క్రిష్ణారెడ్డి, కార్యదర్శి వేముల హనుమంతరావు, జోన్ చైర్మన్ డాక్టరు డి.పి. సి.రావు మరియు లయన్ సభ్యులు గెల్లా శ్రీరామ్, వి.వెంకయ్య, దుర్గా నాగేశ్వరరావు, అబ్దుల్ అలీమ్, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి

**ఉద్యోగులు, నిరుద్యోగుల సమస్యలపై ప్రభుత్వానికి పట్టింపులేదు**

**అధికార పార్టీకి ఒత్తాసు పలికే తీన్మార్ మల్లన్నకు ఓటు వేయవద్దు**

**గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి**

**ప్రశ్నించే గొంతుక రాకేశ్‌రెడ్డినే గెలిపిద్దాం: తాతా మధు**

ఖమ్మం, మీలో ఒకడిగా, మీ అందరి ప్రతినిధిగా ఉంటూ మీ గళాన్ని శాసన మండలిలో వినిపించడానికి ఈ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఖమ్మం-వరంగల్-నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి కోరారు. ఉద్యోగులు, నిరుద్యోగుల సమస్యలపై ఈ ప్రభుత్వానికి పట్టింపులేదని విమర్శించారు. అధికార పార్టీకి ఒత్తాసు పలికే తీన్మార్ మల్లన్నకు ఓటు వేయవద్దని పిలుపునిచ్చారు. ఖమ్మంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయమైన తెలంగాణభవన్‌లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ తాతా మధుతో కలిసి ఆయన మాట్లాడారు. పట్టభద్రుల ఎన్నిక అనేది చాలా ముఖ్యమైనదని అన్నారు. విద్యావంతులు, మేధావులంతా కలిసి సమాజానికి ఉపయోగపడే వారిని ఎన్నుకుంటారని అన్నారు. అందుకని ఈ ఎన్నికల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిని ఆదరించాలని, ప్రశ్నించేవారిని తిరస్కరించాలని కోరారు. తనది ప్రశ్నించే గొంతుక అంటున్న కాంగ్రెస్ అభ్యర్థి మల్లన్న.. నిరుద్యోగభృతి, ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ వంటి వాటిపై ఎందుకు ప్రశ్నించలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ పట్టభద్రుల నియోజకవర్గంలో ఈసారి కూడా గులాబీ జెండా ఎగరబోతోందని స్పష్టం చేశారు. ఈ నెల 27న జరిగే ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు.




**మల్లన్న.. ఓ చీడపురుగు: తాతా మధు**

ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధు మాట్లాడుతూ.. సామాజిక సేవాగుణం ఉండి రాజకీయాల్లోకి వచ్చిన మంచి వ్యక్తి బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి అని అన్నారు. ఇలాంటి వ్యక్తికే చట్టసభల్లో కూర్చునే అర్హత ఉందని అన్నారు. ఉద్యోగులు, నిరుద్యోగులు, యువత, విద్యావంతులు విజ్ఞతతో ఆలోచించాలని.. హకుల కోసం పోరాడే రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. అమెరికాలో పనిచేస్తున్న ఆయన.. దేశానికి సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చారని గుర్తుచేశారు. కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి చూసి బీఆర్ఎస్‌లో చేరినట్లు చెప్పారు. తెలంగాణ సమాజానికి పట్టిన చీడపురుగుల్లో ఒక పురుగు కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అని విమర్శించారు. చైతన్యవంతులైన ఖమ్మం జిలా ప్రజలు ఈ గ్రాడ్యుయేట్స్ ఎన్నికల్లో మల్లన్నను ఓడించాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు ఆర్జేసీ కృష్ణ, బిచ్చాల తిరుమలరావు, పగడాల నాగరాజు, శీలంశెట్టి వీరభద్రం, ఉద్యమకారులు బొమ్మెర రామ్మూర్తి, దోకుపర్తి సుబ్బారావు, పగడాల నరేందర్, ముత్యాల

# ఆర్టీసీ బస్సు కింద పడి మహిళ మృతి

**వైరా / కొణిజర్ల ,మే 18 ( ప్రజా జ్యోతి):** ఖమ్మం జిల్లా, కొణిజర్ల మండలం కొణిజర్ల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయము సమీపంలో శనివారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొణిజర్ల మండలం పెద్ద మునగాల గ్రామానికి చెందిన అనూష సదరు మహిళ కొణిజర్ల నుండి ఖమ్మం వెళ్ళే క్రమంలో బస్సు ఎక్కి ఫుట్ బోర్డు పై నిలబడి ఉండగా కాలుజారి ఆమె ప్రయాణి స్తున్న బస్సు వెనుక టైర్ కింద పడి మృతి చెందింది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసు లు వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

